

లక్ష్మీపల్లిలో



జైనల్లీపూర్‌లో నవరాత్రి వేడుకలు



అప్పంపల్లిలో హోమం



దేవరకద్రలో..



రాచాలలో..



జిల్లాకేంద్రంలో వనంలా తీర్చిదిద్దిన ఆలయం



గంగాపురంలో..



హన్వాడలో..

కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకలు

సాక్షినెట్‌వర్క్ : జిల్లా కేంద్రంతో పాటు మండలాలు, గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, పల్లకీసేవ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు వనదుర్గా దేవిగా, దుర్గాదేవిగా, లలితా త్రిపురా సుందరి దేవిగా వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్సాహం వేడుకల్లో పాల్గొన్నారు.

క్లుప్తంగా

స్ట్రాంగ్ రూంకు ఈవీఎంలు

జడ్చర్ల: నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిర్వహణకు కేటాయించిన ఈవీఎంలను జిల్లా కేంద్రం నుంచి స్థానిక బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలించారు. ఈమేరకు పోలీసుల బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలను ఉంచి సీల్ వేశారు. స్థానిక తహసీల్దార్ శ్రీనువాసులు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

మద్యం వ్యాపారులకు వెసులుబాటు కల్పించాలి

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాలో మద్యం దుకాణాల్లో విక్రయాలకు సంబంధించిన నగదు బ్యాంకుల్లో జమ చేయడానికి వెళ్తుంటే పోలీసులు తనిఖీలు చేసి సీజ్ చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని వ్యాపారులు శనివారం ఈఎస్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. దీనిపై ఈఎస్ సైదులు మాట్లాడుతూ అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారమార్గం చూస్తామన్నారు.

విద్యా, వైద్యంపై ఫోకస్

నవాబుపేట: విద్యా, వైద్యంపై ఫోకస్ చేస్తున్నామని ఎన్నికల్లో అదే ప్రధాన ఎజెండాగా ప్రజల ముందుకు పోతున్నట్లు బీఎస్‌పీ ఇన్‌చార్జ్ శివకుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శ్రీనివాస్, గిరి, వెంకట్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో నిర్మించే భవనాల్లో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించాలని వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం సాయంత్రం పీయూలో నూతనంగా నిర్మిస్తున్న క్యాంటిన్ భవనాన్ని ఆయన పరిశీలించారు. పనులు కొన్నిచోట్ల నాసిరకంగా ఉన్నాయన్నారు. ప్రారంభ దశలోనే భవనం ఉన్నందున వెంటనే చర్యలు చేపట్టి పకడ్బందీగా పనులు చేయాలని సూచించారు.

తుల్జాభవానికి పూజలు

గండేడ్: మన్సూర్‌పల్లి గ్రామంలోని తుల్జా భవానీ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్‌తో పాటు, ఆలయ ధర్మకర్త భద్రునాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జడ్చర్ల టౌన్: మండలంలోని దేవునిగుట్టతండాలో గోజీబాయి (39) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు సర్పంచ్ రాములు తెలిపారు. బాధిత కుటుంబానికి గ్రామ యువజనసంఘం అధ్యక్షుడు బాబునాయక్ రూ.5వేలు ఆర్థికసాయం అందించినట్లు వివరించారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించండి



మాట్లాడుతున్న రాజు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి, ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను ఎన్నికల్లో ఓడించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీక్ జరిగి రెండు సార్లు గ్రూప్ 1 పరీక్షను రద్దు చేసిన టీఎస్‌పీఎస్సీ రద్దు చేస్తామని ప్రకటించిన కేటీఆర్ వారు చేసిన తప్పులను ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా జీవితాలతో చెలగాటం ఆడిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే విధంగా యువత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

ప్రారంభమైన ఓ(నో)ట్ల పండుగ



డబ్బులను పంచుకుంటున్న గిరిజన మహిళలు

హన్వాడ: ఎన్నికలు ప్రారంభయయ్యాయంటే చాలు ఓటర్లకు పండగే పండగ. ముఖ్యనాయకుల కార్యక్రమానికి వెళ్లాలంటే పల్లెలు, తండాలు, పట్టణాలు అనే తేడా లేకుండా మహిళలు, వృద్ధులను నాయకులు కార్యక్రమాలను తరలిస్తుంటారు. శుక్రవారం మండలకేంద్రంలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ నాయకులు బహిరంగ సభ నిర్వహించారు. వివిధ గ్రామాలు, తండాల నుంచి మహిళలకు ఒక్కరికి రూ. 500 వరకు ఇచ్చి సమావేశానికి తరలించారు. సదరు డబ్బులను కొందరు గిరిజనులు పంచుకుంటుండగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

గట్టిగా ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర: ఎన్నికలు ఇంకా నలభై రోజులే ఉన్నాయి .. ఇప్పటి నుంచి కార్యకర్తలు గట్టిగా ప్రచారం చేయాలి గతం కంటే రెట్టింపు మెజార్టీ రావాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం దేవరకద్రలో మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని .. అవే గెలిపిస్తాయని అన్నారు. తెలంగాణ తెచ్చినం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణను నిలిపినం, ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలను నమ్మవద్దని ప్రజలు కోరారు. ఢిల్లీ గులాంలకు తెలంగాణను ఇస్తే మళ్లీ తిరోగమనం పాలవుతామన్నారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ అన్నపూర్ణ, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు జట్టి నర్సింహారెడ్డి, నాయకులు శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, కొండారెడ్డి, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: మున్సిపాలిటీ పరిధిలోని 4వ,10వ వార్డుల్లోని పలువురు యువకులు శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నాయకులు నారాయణగౌడ్, చంద్రశేఖర్ గౌడ్, సురేష్‌గౌడ్, మురళీధర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బోరింగ్ నర్సింలు, గడ్డం రాములు, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండలానికి చెందిన ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీజేపీకి చెందిన విక్రమ్‌సింహారెడ్డి తోపాటు కౌకుంట్ల మండలం దాసరి పల్లికి చెందిన కిష్టారెడ్డి, ఎర్రశ్రీను ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు. ముచ్చింతల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బాలవర్ధన్‌రెడ్డి, రాజేందర్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

అయోడిన్ లోపంపై అవగాహన



గండేడ్: మండలంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అయోడిన్ లోపం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. ఆయోడిన్ లేని ఉప్పు ఆరోగ్యానికి ముప్పు అని చెప్పారు.

సంస్కృతంలో ప్రావీణ్యం అవసరం

జడ్చర్ల టౌన్: సంస్కృత భారతి ఆధ్వర్యంలో పట్టణంలోని నిర్వహించిన సంస్కృత సంభాషణ శిక్షణ శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో అధ్యక్షుడు కుంచకూరి బుచ్చిలింగం మాట్లాడుతూ సంస్కృతం భాషలన్నింటికి మాతృక అని తెలిపారు. భగవద్గీత, రామాయణం, మహాభారతం అన్ని సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతంలో ప్రావీణ్యం వల్ల అనేక విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. అందువల్ల ఆ భాషలో ప్రావీణ్యం అవసరం అన్నారు. కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు భాగ్యశ్రీ, ప్రిన్సిపాల్ గోపినాథ్, స్థానికులు రాధాకృష్ణ, నాగరాజు, రవీంద్రచారీ పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

మహమ్మదాబాద్: ఎన్నికల నేపథ్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని నంచర్ల, గాధిర్యాల్, చౌదర్‌పల్లి గ్రామాల్లో పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, ముకుందం, ఈసా, బుడ్డయ్య, గోపాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గండేడ్: రెడ్డిపల్లి, చిన్నవార్వాల్, పెద్దవారువాల్ గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్‌రెడ్డి, నర్సింహరావు, హరీందర్‌రావు, బాలస్వామి, దిగంబరరావు, పాల్గొన్నారు

బీఆర్‌ఎస్‌లో చేరికలు



నవాబుపేట: చెన్నరెడ్డిపల్లి, కేశవరావుపల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని వివరించారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది.

శనివారం చిన్నచింతకుంట మండలం గూడూర్‌లో ప్రచారం నిర్వహించారు. సర్పంచు కాంతారావు, నాగరాజు, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అదేవిధంగా ఆమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకుడు నసీర్, అబ్దుల్ మస్తాన్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, కోఆప్షన్ ఖాజాఘోరీ, ఎంపీటీసీ రంగన్నగౌడ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డులు ఎంతమందికి ఇచ్చారు?



మాట్లాడుతున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ: ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు రుణ మాఫీ ఇచ్చిందా?, ఇంటికో ఉద్యోగం వచ్చిందా ... డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారా.. రేషన్‌కార్డులు ఎంతమందికి ఇచ్చారు... దళితబంధు ఎంతమందికి వచ్చింది.. అని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజల్ని అడిగారు. దీంతో మహిళలందరూ ఒక్కసారిగా మాకు ఇవ్వలేదంటూ చేతులు పైకెత్తి నినదించారు. శనివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ఘటన చోటు చేసుకుంది. ముఖ్యఅతిథిగా వచ్చిన యెన్నం ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు. హామీలపై నిలదీసి చీపుర్లతో తరిమికొట్టాలని సూచించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే గ్రామాల్లో బెల్టుషాపులను తొలగించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని మహిళలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో అరాచకపాలన కొనసాగుతోందని చరమగీతం పాడాలన్నారు. పీసీసీ ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అంతకుముందు వివిధ గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌లో చేరారు. బెక్కరి అనిత, సిరాజ్‌ఖాద్రి, మండల అధ్యక్షుడు కృష్ణయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని 11వ వార్డు బాలాజీనగర్‌లో పట్టణ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఏర్పుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మార్కెట్ మాజీ చైర్మన్ బ్రహ్మయ్య, సీనియర్ నేత చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: సంక్షేమంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడతారని డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచాలలో శనివారం సర్పంచ్ తిరుపతయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు. రాచాలలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. ఎంపీటీసీలు శకుంతల, సంతోషి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత, నాగిరెడ్డి పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి



నివాళులు అర్పిస్తున్న నాయకులు, తదితరులు

మహమ్మదాబాద్: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ సురేష్, మాజీ ఎంపీపీ శాంతీబాయి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరులకు నివాళి అర్పించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

హైవేపై పోలీసుల తనిఖీలు



తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ మాధవరెడ్డి

అడ్డాకుల: మండలంలోని శాఖాపూర్ టోల్‌ప్లాజా వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీలను కొనసాగిస్తున్నారు. టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద అడ్డాకుల ఎస్‌ఐ మాధవరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మద్యం, డబ్బుల రవాణాపై నిఘా పెట్టారు. సాయంత్రం రాయలసీమకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా హైవేతో పాటు అడ్డాకుల పోలీసులు మండలంలోని ప్రధాన గ్రామాలకు వెళ్లే దారుల్లోనూ తనిఖీలు చేపడుతున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులను తనిఖీ చేస్తూ అక్రమంగా సిట్టింగులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

ఆటాపాటలతో 'బతుకమ్మ' సందడి



జడ్చర్ల లక్ష్మీవెంకటేశ్వర కాలనీలో బతుకమ్మ సంబరాలు



జిల్లాకేంద్రం 16వ వార్డులో..



జిల్లాకేంద్రం రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో



జిల్లాకేంద్రంలో..



బాలానగర్‌లో..

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం ఏనుగొండలోని రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో శనివారం రాత్రి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సన్నిధి ఆశ్రమ, అక్షర పాఠశాల, శాంతివన్ విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహభరితంగా వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వనజ, జ్యోతి, సంధ్య శ్రీనివాసులు, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ మంజుల, డాక్టర్ స్వప్న, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, కోశాధికారి జగపతిరావు, రమణయ్య పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. పలువురు మహిళలు వివిధ రూపాలలో రూపొందించిన బతుకమ్మలతో పోచమ్మ దేవాలయం వద్దకు ఊరేగింపుగా వచ్చారు. వందలాది మంది మహిళలతో ఆ ప్రాంతం అంతా కిక్కిరిసి పోయింది. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి మంజుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం క్రిస్టియన్ పల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఏర్పాటు చేసిన దుర్గా మాతను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక అబ్దుల్ దర్గాలో నిర్వహించిన మహిఫిలే నాత్, మిలాద్ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దర్గా ముతవల్లీ అబ్దుల్ జమీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో శనివారం బతుకమ్మ సంబురాలు కన్నుల పండువ నిర్వహించారు. ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు.

దాండియా నృత్యం



జడ్చర్ల టౌన్: పట్టణంలోని రాజస్థాన్ ఫంక్షన్‌హాల్‌లో మార్వాడి మహిళా సమితి ఆధ్వర్యంలో దాండియా నృత్యాలతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఏటా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో దాండియా, కోలాటాలతో అమ్మవారి పూజలు నిర్వహిస్తామని తెలియజేశారు. అదే విధంగా పట్టణంలో బతుకమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి.

విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

జడ్చర్ల టౌన్: న్యూమాంక్స్ కుంగ్ఫూ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్టేడియంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు ముఖ్య అతిథిగా సౌత్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కనకం యాదవ్ హాజరయ్యారు. విద్యార్థులను అభినందించారు. గ్రేడింగ్‌లో 8మందికి ఆరెంజ్, గ్రీన్ బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్లు తాజుద్దీన్, రఘు, సత్యం పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com